www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 11 మార్చి 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు విప్పగుంట రోడ్డులో నివసిస్తున్న నిరుపేదలకు జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి ప్రధాన కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలిపారు.అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు, ప్రేమ్ బాబు, నితీష్, వేణుబాబు పాల్గొన్నారు.



నెల్లూరు నుంచి సిపిఎం పోటీ..!

రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీతో దోస్తినా.. - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి -నెల్లూర ప్రతినిధి :నెల్లూరు జిల్లాలో ప్రజా ఉద్యమాలతో ప్రజలకు దగ్గరైన తమ పార్టీ వచ్చే ఎన్నికల్లో నెల్లూరు నగరం నుంచి పోటీ చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పార్టీ ప్లీనరీలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి, టిడిపి, జనసేన పొత్తు కుదిరి ఎన్‌డిఎలో చేరుతున్నట్లు ప్రకటిం చాయన్నారు. రాష్ట్రం కోసం కలుస్తున్నామని, స్వర్ణయుగం తెస్తామని చెబుతున్నారన్నారు. భాగ స్వామ్యంతో కలిసి పనిచేస్తామని చంద్రబాబు చెబుతున్నారని, ఇది లొంగుబాటు అన్నారు. ఈ పొత్తు బిజెపి విద్రోహానికి అధికార ముద్రవేయడానికి ఉపయోగ పడుతుందన్నారు. 2014లో టిడిపి, బిజెపి పొత్తు పెట్టుకున్నాయని, మోడీ మీద భ్రమలతో ప్రజలు ఆశ పడ్డారన్నారు. 2014-19 వరకు ఏం సాధించారని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా హక్కును ఫణంగా పెట్టి, ప్రత్యేక ప్యాకేజీ పేరుతో ఏమీ లేకుండా పదేళ్ల రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారన్నారు. రాజధాని కడుతామని చెప్పి రష్యా సింగపూర్, జపాన్ పేర్లు చెప్పి చివరికి రాజమౌళి సెట్టింగ్‌లతో కాలం గడిపారన్నారు. పోలవరం ప్రాజెక్టు తమ హయంలో 74 శాతం పూర్తి చేశామని చంద్రబాబు చెబుతున్నారని, ఇంతకన్నా మోసం మరొకటి లేదన్నారు. అక్కడ జరిగింది కేవలం 22 శాతం మాత్రమేనన్నారు. తాము చంద్రబాబుతో చర్చకు



మీడియాతో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

సిద్ధంగా ఉన్నామన్నారు.నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా ప్రాజెక్టు ఎలా పూర్తి చేస్తారనన్నారు. చర్చలు చేయాల్సిన అంశాలు పక్కన పెట్టి కుటుంబ సభ్యుల గురించి చర్చకు చేస్తున్నారన్నారు. పోలవరం, విశాఖ ఉక్కు పరిశ్రమల గురించి చర్చలు పెట్టాలన్నారు. ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యారన్నారు. టిడిపి, బిజెపి పొత్తు రాష్ట్రానికి మరణశాసనం లాంటిదన్నారు. నమ్మిన ప్రజలను నట్టేట ముంచి బిజెపితో కలవడం ఏమిటని ప్రశ్నించారు. 10 ఏళ్ల బిజెపి రాష్ట్రానికి మోసం చేస్తే ఇప్పుడు దానితో పొత్తుపెట్టుకోవడం ఏమిటన్నారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చౌహన్ రాష్ట్రంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయని మాట్లాడుతున్నారని, ఎక్కడ హిందువులపై దాడులు జరిగాయో చెప్పాలన్నారు. రాష్ట్రంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి బిజెపి ప్రయత్నాలు చేస్తుందన్నారు. 2014 లో గుజరాత్ తరహా అభివృద్ధి చేస్తామని చెప్పారని, 2019లో పుల్వామా వివాదం తీసుకొచ్చారని, ఇప్పుడు రామమందిరం నినాదంతో ముందుకు వస్తుందన్నారు. ఏం చేశారని, టిడిపి బిజెపితో పొత్తు పెట్టుకుందో ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి లౌకికతత్వం వదిలేసి మతోన్మోదం వైపు చంద్రబాబు వెళ్తున్నారన్నారు. పార్టీల పొత్తు టిడిపిలోని ఏ ఒక్క నాయకునికి ఆమోదం కాదన్నారు. మోడీ నిరంకు శత్వాన్ని టిడిపి, జనసేన పొత్తు రాష్ట్ర అభివృద్ధి కోసం కాదని, కేవలం స్వార్థం రాజకీయాల కోసమేనన్నారు. ఇటీవల చంద్రబాబు నాయుడు జైలుకు వెళితే ఆరోజు బిజెపి పాత్ర ఉందని చెప్పి, ఈ రోజు తన అరెస్ట్‌కు బిజెపి పాత్ర లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి ధృతరాష్ట్ర కౌగిలిలాంటిందని, దేశంలో అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు దెబ్బతిన్నాయన్నారు. టిడిపి, జనసేన పార్టీలకు అదే పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్రంలో బిజెపి, టిడిపి, జనసేన, వైసిపి పార్టీలను తిప్పికొట్టి వామపక్షాలు, కాంగ్రెస్‌లను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్, వామ పక్షాలు కలిసి పోటీచేస్తాయని, సీట్ల విషయమై చర్చలు సాగుతున్నాయన్నారు. నెల్లూరు నగరం నుంచి సిపిఎం పోటీ చేస్తుందని, త్వరలో ఉమ్మడి అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వరు, ఎం మోహన్‌రావు పాల్గొన్నారు.

తమ్ముళ్లకు బాబు బుజ్జగింపులు..!

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీ నేతలను బుజ్జగించే పనిలో పడ్డారు. జిల్లా వ్యాప్తంగా వైసిపి నుంచి వచ్చిన వారికి, ఎన్ఆర్ఐలకు టికెట్లు కేటాయించడంతోపాటు గెలుపు గుర్రాలను చూస్తు సొంతపార్టీ నేతలను పక్కన పెట్టారని విమర్శలు ఎదుర్కొంటున్న చంద్రబాబు నాయుడు నేతలను బుజ్జగిస్తూ, హామీలిస్తూ భరోసా కల్పిస్తున్నారు. ఆదివారం ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు హైదరాబాద్‌లో బాబుతో భేటీ అయ్యారు. ప్రత్యేక హామీ ఇచ్చినట్లు తెలిసింది. అందుకు అంగీకరించి ఆయన నేడు నగరంలోని తన అనుచరులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీకు ఎలాంటి భరోసా దక్కలేదు. కనీసం అపాయింట్‌మెంట్ కూడా నేడో, రేపో అంటున్నట్లు సమాచారం.

- ○'బొల్లినేని'కి ప్రత్యేక హామీ
- ○నేడు నెల్లూరులో అనుచరులతో మంతనాలు
- ○'పనబాక'కు దొరకని భరోసా



చంద్రబాబునాయుడుతో సమావేశమైన బొల్లినేని రామారావు, బీద రవిచంద్ర

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

బిజెపి, జనసేనతో పొత్తులోపాటు, ఇతర పార్టీ నుంచి వచ్చేవారికి సీట్లు కేటాయిస్తుండడంతో సొంత పార్టీ టిడిపిలో అసమ్మతి రగులుతోంది. ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావును కాదని, ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్‌కు టికెట్ కేటాయించారు. గత కొంత కాలంగా ఉదయగిరిలో పోటీచేయడానికి సిద్ధమైన ట్రస్ట్ ద్వారా సురేష్ సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. చివరికి సురేష్‌కు టికెట్ దక్కడంతో బొల్లినేని రామారావు మౌనంగా ఉంటున్నారు. ఆయనకు వైసిపి నేతలు మంతనాలు జరిపినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న చంద్రబాబునాయుడు పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ద్వారా బొల్లినేనికి కబురు పెట్టారు. నిన్నటి వరకు మౌనంగా ఉన్న ఆయన ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని చంద్ర బాబునాయుడు నివాసంలో రవిచంద్రతో వెళ్లి భేటీ అయ్యారు. పార్టీ అధికారంలోకి వస్తే నామినేటెడ్ పదవి ఇస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిసింది. అందుకు అంగీకరించిన ఆయన పార్టీ అభ్యర్థి కోసం పనిచేస్తానని చెప్పినట్లు సమాచారం. నేడు ఉదయం నగరంలోని అతిథి గ్రాండ్‌లో ఉదయగిరి ప్రాంతానికి చెందిన తన అనుచరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ అభ్యర్థి కోసం పనిచేయాలని తన అనుచరులకు చెప్పనున్నట్లు సమాచారం. ఉదయగిరి సమస్య పరిష్కారం అయినప్పటికీ అనేక నియోజకవర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. సర్వేపల్లి టికెట్ విషయంలో సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని విజయవాద పిలిపించి మాట్లాడారు. ఆయనకు ఎలాంటి హామీ ఇవ్వలేదని తెలిసింది. చివరికి ఆయనే అభ్యర్థిగా ఉంటారని పార్టీ నేతలంటున్నారు. మాజీ కేంద్ర మంత్రి పన బాక లక్ష్మీ పరిస్థితి గందరగోళంగా ఉంది. తిరుపతి ఎంపి , లేదా సూళ్లూరుపేట ఎంఎల్ఎ టికెట్ పనబాక దంపతులల్లో ఒకరికి ఇస్తారని ప్రచారం జరిగింది. సూళ్లూరుపేట ఎంఎల్ఎ టికెట్ నెలవల సుబ్రమణ్యం కుమార్తెకు కేటాయించారు. తిరుపతి ఇస్తారనుకుంటే బిజెపితో పొత్తు కుదిరింది. ఈ పరిస్థితుల్లో బాపట్ల నుంచి పోటీచేయవచ్చునని ప్రచారం జరిగింది. అక్కడ కొత్త అభ్యర్థి రంగంలోకి వచ్చారని తెలుస్తోంది. పనబాక లక్ష్మి తన పరిస్థితి ఏమిటని అనేక సార్లు బాబుతో మాట్లాడేందుకు చూస్తున్నారు.. చేస్తూను అన్నట్లు తెలి సింది. ఇప్పుడు అపాయింట్ కూడా ఇవ్వడం లేదని సమాచారం. ఆత్మకూరు నుంచి ఆనం రామనారాయణరెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. ఇక కందు కూరు, కోవూరు నియోజకవర్గాల్లో పార్టీకి తల నొప్పిగా మారింది.అక్కడ ఏం చేస్తారో చూడాలి. పార్టీ నేతలకు ఇస్తారా కొత్త వారు వస్తారా అనే సందేహాలు న్నాయి. ఏం జరుగుతుందో చూడాలి.

మహిళలను మోసగిస్తున్న ప్రభుత్వాలు

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి

ప్రజాశక్తి-కందుకూరు : మహిళలను ఉద్ధరిస్తామని చెప్పిన ప్రాలకులు వారిని పూర్తిగా విస్మరిస్తున్నారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి విమర్శించారు. కందుకూరు జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం యుటిఎఫ్, సిఐటియు,ఐద్వా ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ ఐక్యంగా పోరాటం చేస్తే ఏదైనా సాధించవచ్చు అనేందుకు నిదర్శనమే అంగన్‌వాడీల సమ్మె అని ఆమె చెప్పారు. సమ్మె చేస్తామని హెచ్చరించిన సందర్భంగా సమ్మెను వాయిదా వేసుకుంటే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పిందన్నారు.ఆ సందర్భంగా సమ్మె వాయిదా వేశారన్నారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్చలు జడపకు పోయేసరికే సమ్మె చేయడానికి సిద్ధమైతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సమ్మె చేస్తే చర్యలు జరపం చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు దిగింది. అయినా అంగన్‌వాడీలు వెనక్కి తగ్గకుండా 45 రోజులు పాటు సమ్మె చేశారన్నారు. ప్రజా తంత్ర ఉద్యమాలకు అంగన్‌వాడీల ఉద్యమం స్ఫూర్తిగా నిలిచిందన్నారు. నేటి పాలకులు మహిళలను ఆట వస్తువులుగా భావిస్తున్నారని విమర్శించారు.టిడిపి కందుకూరు నియోజక వర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ,యుటిఎఫ్ నాయకులు యు జ్యోతి కుమారి, పి సరోజినీ, ప్రసన్న, సిహెచ్ పద్మజ, కే మాధవి, పి శారద, కిలారి వెంకటేశ్వర్లు, మహిళా సంఘం నాయకురాలు మున్వర్ సుల్తానా ,అంగన్వాడి నాయకులు రహంతునిసా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమాదేవి

బహుమతులు అందజేసిన ఇంటూరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు పాల్గొన్నారు. కందుకూరు జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో యుటిఎఫ్, ఐద్వా, సిఐటియు డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, ఇంటూరి నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. ముందుగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

వామపక్ష కూటమిని ఆదరించండి : విఎస్ఆర్



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేసి ప్రజల తిరస్కారానికి గురైన బిజెపికి రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు అవకాశం కలిస్తు స్వార్థపూరిత రాజకీయాలకు పాల్పడుతు న్నాయని, లౌకిక వాదంతో ప్రజల ముందుకు వస్తున్న వామపక్ష కూటమిని ఆదరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ఆదివారం ఆయన నగరంలో సిపిఎం ప్లీనరీ సమావేశానికి హాజరైయ్యారు. సమావేశం అనంతరం ఆయన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌తో కలిసి నగర నియోజకవర్గం, 53 డివిజన్ పరిధిలోని గాంధీ గిరిజన కాలనీ, వెంకటేశ్వ రపురం ప్రాంతాలలో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులకు స్థా నిక ప్రజలు అపూర్వ స్వాగతం పలి కారు.ఈ సందర్భంగా వి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని, దానికి వంతపాడుతున్న స్వార్థపూరిత వైసిపి, టిడిపి,జనసేన పార్టీలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీల మద్దతుతో నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానానికి సిపిఎం పోటీ చేస్తుందన్నారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామన్నారు. ఆదరించాలని ప్రజలను కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నాయకులు జి.నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు, మహిళా నాయ కురాలు షేక్ మస్తాన్‌బీ పాల్గొన్నారు.

సిపిఎం నాయకుల మార్నింగ్ వాక్..

అసెంబ్లీలో ప్రజాగళం విప్పాలంటే రానున్న ఎన్నికల్లో నగర నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటున్న సిపిఎం అభ్యర్థిని ఆదరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో హరనాథపురం, ఆదిత్యానగర్, చిల్డ్రన్స్‌పార్క్ తదితర ప్రాంతాల్లో 'సిపిఎం మార్నింగ్ వాక్' కార్యక్రమం చేపట్టారు. సిపిఎం నాయకులను ప్రజలు ఆత్మీయంగా పలకరిం చారు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరించుకుంటూ, రానున్న ఎన్నికల్లో సిపిఎం నగర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుందని, పూర్తి సహకారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన ఐదు ఏళ్లలో వైసిపి ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభు త్వంతో పోరాటం చేసిన పలు సందర్భాలను నాయ ఎకులు వివరించారు. ఇటీవల కాలంలో నగరంలో మున్సి పల్ కార్మికుల న్యాయ మైన సమస్యల పరిష్కా రానికి, అంగన్‌వాడీ ఉపాధ్యా యుల, ఆయాల న్యాయమైన సమస్యల సాధన కోసం నెల రోజులకు పైగా చేసిన నిరవధిక సమ్మె కార్యక్రమానికి పార్టీ సహకారం, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి పోరాటం ఇలా పలు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చేసిన పోరాటాం సాధించిన విజ యాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థికి ఓట్లేసి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజలకు అంద ఎబాటులో ఉంటారన్నారు. ప్రజాగళం వినిపి స్తారన్నారు. సిపిఎం నా యకులు టివివి ప్రసాద్, ఆర్ శ్రీనివా సులు, ఏ శ్రీనివాసులు, కే సతీష్, కెపి నరసయ్య, జెకె పాణి, నారాయణ, సుధాకర్ పాల్గొన్నారు.



మార్నింగ్ వాక్‌లో సిపిఎం నాయకులకు ప్రజల ఆత్మీయ పలకరింపు

కృష్ణాపట్నం పోర్టులో ఉద్రిక్తత..!

'సోమిరెడ్డి'ని అడ్డుకున్న యాజమాన్యం - కార్మికులకు మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :కృష్ణాపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ ఉద్యోగులు కొనసాగిస్తున్న నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన సోమిరెడ్డితో పాటు జనసేన, , సిపిఐ నాయకులను పోర్టు యాజ మాన్యం అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడకు వెళ్లిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని అడ్డు కోవడంతో ఆపార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటైనర్ టెర్మినల్ తరలి పోతుందని, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారని సోమిరెడ్డి అన్నారు. కృష్ణాపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ తరలి పోతుందని, ఇక్కడ కార్మికులకు ఉపాధి కల్పించడంతోపాటు, మూసివేతను నిలుపుదల చేయాలని గత కొద్ది రోజులుగా టిడిపి సిపిఐ, బిజెపి, జనసేన పార్టీలు ఆందోళన నిర్వహిస్తున్నాయి. ఆదివారం పోర్టు గేటు నుంచి సిఇఒను కలిసేందుకు వెళ్లడానినికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితోపాటు, అన్ని రాజకీయపార్టీ నేతలు వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడున్న సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. లోనికి వెళ్లడానికి లేదంటూ చెప్పడంతో నాయ కులకు, సెక్యూరిటీకి వాగ్వాదం జరిగింది. పోర్టులో కంటైనర్ టెర్మినల్ మూసివేతతో ఉద్యోగాలు కోల్పోయిన వారి నిరసనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చామని, ఎందుకు అనుమతి ఇవ్వరని ప్రశ్నించారు. ఫిబ్రవరి 8న పోర్టు సిఇఒ జీజే రావును కలిస్తే 15 రోజుల్లో కంటైనర్ టెర్మినల్ సేవలు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గడువు ముగిసినప్పటి నుంచి తమకు ఇచ్చిన హామీ అమలుపై ఆయన తీసుకున్న చర్యల ను తెలుసుకునేందుకు సంప్రదించే ప్రయత్నం చేస్తూనే ఉన్నామన్నారు. గత నెలలో రెండు వెజల్స్ వచ్చి ఖాళీ కంటైనర్లను దించిపోయాయి. ఆ ఖాళీ కంటైనర్లను తీసుకెళ్లేందుకు మార్చి 12న మరో వెజల్ రాబోతోందన్నారు. పోర్టులోని కంటైనర్ టెర్మినల్ నుంచి ఎగుమతులు, దిగుమతులు పూర్తిగా ఆగి పోయాయన్నారు. కాకినాడ పోర్టుకు సంబంధించి మార్చిలో 19 వెజల్స్ కి షెడ్యూల్ ఇచ్చారని, కాటుపల్లి పోర్టులో 21 వెజల్స్, విశాఖ పోర్టుకులో 41 వెజల్స్ కి షెడ్యూళ్లు వచ్చాయని, .అన్ని పోర్టులు వెజల్స్ షెడ్యూల్ ఇస్తున్నా అదానీ కష్ణపట్నం పోర్టు నుంచి మాత్రం ఎలాంటి షెడ్యూల్ లేదు. ఈ రోజుకీ జీరో షెడ్యూలే ఉందన్నారు. ఖాళీ కంటైనర్లతో షో చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డికి అన్ని పోర్టుల షెడ్యూళ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తాము ఏ విషయం ప్రస్తావించినా పక్కా ఆధారాలతో మట్లాడుతున్నామన్నారు. దుమ్ము, ధూళి కారణంగా నాలుగున్నర పుట్లు పండే భూమి రెండున్నర పుట్లకు తగ్గిపోయిందని, . 10 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. నిరసన కొనసాగిస్తున్న ఉద్యోగులకు సంఘీభావం తెలిపేందుకు వస్తే గేటు వద్ద సెక్యూరిటీ ఓవర్ యాక్షన్ చేశారన్నారు. అధికారులు స్పందిం చకుంటే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. టిడిపి నేత బొమ్మి సురేంద్ర , దామా అంకయ్య, జనసేన బి. సురేష్‌నాయుడు, టిడిపి ఈదూరు రామోహన్‌రెడ్డి ఉన్నారు.



పోర్టు వద్ద సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నేతలను అడ్డుకుంటున్న పోర్టు సెక్యూరిటీ సిబ్బంది

సిద్ధం సభకు తరలిన వైసిపి శ్రేణులు

కందుకూరు :సిద్ధం సభకు కందుకూరు నియోజకవర్గ నుంచి పెద్ద సంఖ్యలో వైసిపి శ్రేణులు వెళ్లారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బస్సులు, కార్లులోవైసిపి అభిమానులు ఆదివారం వెళ్లారు. బాపట్ల జిల్లా మేదరమెట్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ సభ నిర్వహించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న బుర్ర మధుసూదన్ యాదవ్ నాయకత్వం గిట్టని వైసిపి నేతలు కొందరు సిద్ధం సభకు జనం వెళ్లడాన్ని నిరోధించడానికి రెండు రోజులుగా తిప్పలు పడ్డారు. పేరు ఊరులేని నాయకులు కొందరు సిద్ధం సభకు తాము వెళ్లడం లేదంటూ విలేకర్లకు శనివారం సమాచారం ఇచ్చారు.ఆ సమాచారం పై ఏ నాయకుడి పేరు కానీ సంతకం కానీ లేదు. ప్రస్తుత శాసనసభ్యుడు మానుగుట మహీధర్ రెడ్డికి వైసిపి అభ్యర్థిత్వ లభించకపోవడాన్ని నిరసిస్తూ అభిమానులు కొందరు సిద్ధం సభకు వెళ్లలేదు.

మాజీ మంత్రి నారాయణకు సన్మానం

నెల్లూరు సిటీ :రాబోయే ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను ఆదరించాలని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టిడిపి అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కోరారు. నెల్లూరులోని ఎస్‌బిఎస్ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. అదే డివిజన్‌లోని వీవర్స్ కాలనీ రామా యం వీధిలోని రామాలయంలో పద్మశాలతో సమావేశమయ్యారు. ముం దుగా ఆర్యవైశ్యులు, పద్మశాలిలు నారాయణకు ఘన స్వాగతం పలి కారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

'గురుకులం'లో ప్రవేశానికి పరీక్ష

తోటపల్లిగూడూరు :తోటపల్లి గూడూరు మండలం కో డూరు బాలికల గురు కుల కళాశాల లో ఆదివారం 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించిన 5 వ తరగతి లో ప్రవేశం కోసం 131 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 107 మంది హాజరయ్యారు. ఇంటర్ ప్రవేశ పరీక్షకు మొత్తం 283 మంది కేంద్రానికి కేటాయించగా 262 మంది పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ ఎస్తే రమ్మ తెలిపారు.

'కోటంరెడ్డి' సతీమణి ప్రచారం

నెల్లూరు సిటీ : రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరిస్తే పేదలందరికీ ఫలాలు అందుతాయని నెల్లూరు రూరల్‌ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, ఎమార్తెలు హైందవి, వైష్ణవి పేర్కొ న్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని అభ్యర్థించారు. 1వ డివిజన్, కోడూర ఎపాడు, గమల్లపాలెం, హరిజ నవాడ, పాత గిరిజన కాలనీ, కిసాన్ నగర్, అరుంధతీయ వాడ, కోడూరుపాడు ఊరు, కల్తీ కాలనీ, కొత్త గిరిజన కాలనీ లో ఆదివారం వారు ప్రచారం నిర్వహించారు.

మహిళల భాగస్వామ్యంతోనే దేశాభివృద్ధి

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్త్రీల సమాన భాగస్వా మ్యంతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బ రావమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని నరుకూరు సెంటర్‌లోని వాణి మహల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు జరిగింది. ఐద్వా నరుకూరు సెంటర్ ఆటో యూనియ న్ పర్యవేక్షణలో, సిఐటియు మండ ల కార్యదర్శి మారు బోయిన రాజా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సుబ్బరావమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్త్రీల సమాన భాగస్వా మ్యంతోనే దేశం అభివద్ధి పథకంలో నడు స్తుందన్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు పురుషులతో సమానంగా అ న్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. వ్యవసాయ రంగం నుంచి అంతరిక్షం వరకు పలు రంగా ల్లో స్త్రీలు విశేష కృషి కనబరుస్తున్నారని సుబ్బరావమ్మ పేర్కొన్నారు. నరకూరు సెం టర్ మహిళా డాక్టర్ జ్యోతిర్మ యి డా క్టర్ సునంద మాట్లా డుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్ర ద్ధ వహించాలని సూచించారు.తొలుత కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాల యం దగ్గర నుంచి ఐద్వా, అంగన్‌వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరామ ఆధ్వర్యంలో సినిమా హాలు వరకు ర్యాలీ సాగింది. ఈ కా ర్యక్ర మాన్ని సిఐటియు జిల్లా అధ్య క్షులు టీవీవీ ప్రసాద్ ప్రారంభించారు. ముం దుగా అంకమ్మ తల్లి కోలాటం బ్యాచ్ గ్రూప్ నాయకులు జానా ప ద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఇందిరా కాలనీ పిల్లలు ప్రదర్శించిన నత్యాలతో అల రించారు. సదస్సులో ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బి, నగర కార్యదర్శి కత్తి పద్మ, ఎల్ఐసి యూని యన్ మాజీ నాయకులు ఎస్. జగదీశ్వరి, యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్. రెహానా బేగం, సిఐటియు మండల అధ్యక్షు లు మస్తానమ్మ, అంగన్వాడి నగర కార్యదర్శి కా మాక్షమ్మ, ఇందుకూరు పేట ప్రాజెక్టు అంగన్వాడి కార్యదర్శి, ఎస్.కె మస్తానమ్మ, అనిత భాగ్య మ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ, రేణు కమ్మ, మధ్యా హ్న భోజన కార్మికుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రేవతి, శీనమ్మ నరుకూరు సెంటర్ ఆ టో యూనియన్ అధ్యక్ష కార్యదర్శు లు పరశురామయ్య, గోపి, శివ ఇం దుకూరుపేట సిఐటియు నాయకు లు చాన్ బాషా, ఇందుకూరుపేట ఆ టో యూని యన్ అధ్యక్ష కార్యదర్శు లు దయాసాగర్, వాసు, భవన ని ర్మాణ కార్మిక సంఘం మండల కార్య దర్శి వెంకట శేషయ్య, టిపిగూడూ రు మండల భూపోరాట మహిళలు, పొదుపు గ్రూప్ మహిళలు, రోడ్డు మార్జిన్ వ్యాపారులు జయమ్మ, తులసమ్మ పాల్గొన్నారు.



మారుబోయిన రాజాను సన్మా నిస్తున్న దశ్యం

టిడిపిలో పలువురు చేరిక

నెల్లూరు సిటీ : యువత అభివద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యమని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొ న్నారు .నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్, బి.వి. నగర్ కు చెందిన డాక్టర్ రాచుపల్లి మనోజ్ కుమార్, డాక్టర్ రాపూరు శశి కుమార్, ఆర్ గురు రాజా, ఒబిలి.రవికుమార్ వారి మిత్రులు 31వ డివిజన్ శ్రీలంక కాలనీ చెందిన సెల్వ కుమార్ విజయ్ ప్రసాద్ మరియు సౌత్ మోపురి గ్రామానికి చెందిన మరికొందరు ఆదివారం నెల్లూరు రూరల్ టిడిపి కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎంఎల్ఎ కోటంరెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాజీ గ్రంధాలయం ఛైర్మెన్ కిలారి వెంకటస్వామి నాయుడు టిడిపిలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. క్లస్టర్ ఇంఛార్జి కంటే సాయిబాబా, టీడీపీ నాయకులు యోగానందం, కోటిరెడ్డి, యానాది రెడ్డి, కే.వి. సుబ్బ రాజు, కొండల రావు, జయచంద్ర, పి. ఎస్.ఆర్., సత్యవతి, నరసింహ, ఎమ్. రమేష్ నాయుడు, టి. శ్రీనివాసులు ఉన్నారు.



ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టిడిపి లో చేరుతున్న దశ్యం



కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి- కందుకూరు:కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి సతీమణి సౌజన్య చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం నేటితో 10వ రోజుకు చేరుకుంది. ఆదివారం 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలోని రామాలయంలో పూజలు నిర్వహిం చిన అనంతరం కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంచారు. ఆమె అందరినీ పలకరిస్తు ప్రచారం చేస్తున్నారు. వైసిపి వైఫల్యాలను వివరిస్తున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు ని నిండు మనసుతో ఆశీర్వదిం చాలని ఆమె కోరారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మాజీ వార్డు కౌన్సిలర్ ముచ్చు వరమ్మ, వార్డు మహిళ నాయకులు, పట్టణ మహిళ నాయకులు గుమ్మడి మాల్యాద్రి, బూసి రాజు, చెంచు కష్ణ, యల్లంటి మాల్యాద్రి, యనమల కనకరాజు, పెద్దకత్తుల రవి, పిరతల బాలాజీ ఉన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు :జగన్మోహన్ రెడ్డి మొదటినుంచి తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని, సూట్ కేస్ కంపెనీలు సృష్టించి వేల కోట్లు దోచుకోబట్టే 16 నెలలు జైల్లో ఉం డాల్సి వచ్చిందని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. శంఖారావం కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలో ఆదివారం 31వ వార్డు నాంచారమ్మ కాలనీ ప్రాంతాల్లో నిర్వహి ంచారు. నాగేశ్వరరావు పాల్గొని పార్టీ మినీ మేనిఫెస్టో వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి 60 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని జగన్ పదే పదే చెబుతున్నారు. ఆ కంపెనీలు ఎక్కడున్నాయో ఎవరికీ తెలియదన్నారు. సిఎం జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకష్ణ, గుత్తా శ్రీనివాసులు, అంబటి శ్రీనివాసులు, నల్లబోతుల మురళి, కొచ్చర్ల రమణయ్య, పీల.శ్రీనివాసులు, సవిడిబోయిన వెంకటకష్ణ, సవిడి బోయిన సాయి, లాయర్ బెజవాడ కష్ణయ్య, కెవి.లక్ష్మీనారాయణ, మాచినేని మహేశ్వరరావు, చిలకపాటి శ్రీనివాసులు, అద్దంకి అనిల్, జమ్మూ చైతన్య, జనసేన నాయకులు ఆకురాతి శ్రీనివాసులు ఉన్నారు.



13న లబ్ధిదారుల సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 13న సాయంత్రం 4 గంటలకు ఎన్ ఎస్ ఎఫ్ డి సి/ ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి లబ్ధిదారులతో వర్చువల్ గా మాట్లాడతారని ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.



మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం

ప్రజాశక్తి-కావలి

వైసిపి పాలనలో రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితులు, ఆర్థిక సంక్షోభం కారణంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పొత్తు నిర్ణయం తీసుకున్నారన్నారని ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కలయికతో రాష్ట్రంలో తెలుగుదేశం-జనసేన-బిజెపిల ప్రభుత్వం ఏర్పడనుందని తెలియజేశారు. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చింది ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వం అని మండిపడ్డారు. కులంతో సంబంధం లేకుండా బిసిలు, ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు ఈ ప్రభుత్వంలోనే జరిగాయన్నారు. ఈ ప్రభుత్వంలో బిసిలను ఎంత హీనంగా చూశారో వైసిపి బిసిసెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి ఇటీవల చేసిన వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, 35 మాజీ కౌన్సిలర్ కొమర రమణయ్య, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బిట్రగుంట శివ, జనసేన కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేష్, గుంజి ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 35వ వార్డు నుండి పలువురు టిడిపిలో చేరారు. కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ ముఖ్య అనుచరుడు గుంజి ప్రసన్న కుమార్, బిజెపి కావలి పట్టణ ఉపాధ్యక్షులు బాలు యాదవ్, విజయమ్మ, సుశీలమ్మ, మల్లి సుబ్రహ్మణ్యం, మల్లి మురళి, సూరి, వెంకటేష్, యనమల రవి, హజరత్ నాయుడు, గుంజి ప్రభాకర్, కృష్ణ, తదితరులు టిడిపిలో చేరారు. వీరికి కావలి నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని క్రిష్ణారెడ్డి హామీనిచ్చారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జనసేన కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేష్, 35వ వార్డు మాజీ కౌన్సిలర్, వార్డు సీనియర్ నాయకులు కొమర రమణయ్య, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బిట్రగుంట శివ పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌కు చేరిన పరీక్షా పత్రాలు

ప్రజాశక్తి-కోవూరు : 18వ తేది నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రశ్న పత్రాలు కట్టుదిట్టమైన భద్రత నడుమ ఆదివారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. ఈ ప్రశ్న పత్రాలను పరీక్షల అధికారులు కస్టోడియన్ పర్యవేక్షణలో ట్రంకు బాక్సుల్లో భద్రపరిచి సీల్ వేసేలా చర్యలు తీసుకుని అనంతరం ఈ ట్రంక్ బాక్సులను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు.



ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నినాదాలు చేస్తున్న నాయకులు

సిద్ధం సభకు తరలిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో నిర్వహించిన సభకు ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తరనున్నట్లు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుండి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పాలన ఐదేళ్ల పాటు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలోని వైసిపి నాయకులను రానున్న ఎన్నికలకు సిద్ధం చేసేందుకు ఏర్పాటు చేసిన సభకు ఆత్మకూరు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలివెళ్లామని, తప్పకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగా మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమని, ఇంత మంది అభిమానులు ఒకే చోట ఉండి సంక్షేమ సారథిని మళ్లీ చేసుకుంటామని ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం నుండి సుమారు 10వేలకు పైగా తరలివెళ్లామని వివరించారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అద్దంకి సిద్ధం సభకు మండలం నుండి మండల జెసిఎస్ కన్వీనర్ సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో 17 గ్రామ సచివాలయాల పరిధిలోని నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమానికి అర్థం వైసిపి ప్రభుత్వం అని త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీని తిరిగి అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉన్న విశ్వాసాన్ని చూరగొంటున్నామని తెలిపారు. మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం, బూదవాడ సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, మండల బూత్ కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్లారు.

ప్రజాశక్తి-సీతారామపురం: మేదరమెట్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభకు సీతారామపురం మండలం నుండి వైసిపి శ్రేణులు అధికసంఖ్యలో తరలి వెళ్లారు. ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపి అభ్యర్థి, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి పిలుపు మేరకు సీతారామపురం మండలం నుండి పి.సి.అల్లూరు రాజు ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో వెళ్లారు. పిసి. అల్లూరు రాజు జెండా ఊపి ప్రారంభించారు.

ప్రజాశక్తి-కోవూరు : బాపట్ల జిల్లా మేదరమిట్ల ప్రాంతంలో ఆదివారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిద్ధం సభకు కోవూరు మండలం నుంచి ఆదివారం 43 బస్సుల బయల్దేరాయి. వీటిని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న ఈ జనవాహిని చూస్తుంటే తప్పనిసరిగా మరలా వైసిపి ప్రభుత్వమే వస్తుందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ఎత్తులు వేసినా వైసిపికే అధికారం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోవూరు ఎఎంసి చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జిల్లా వైసిపి యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయిమల్లికార్జునరెడ్డి, శివకుమార్‌రెడ్డి, సుధీర్, రమేష్, ప్రసాద్, సుబ్బారెడ్డి తదితరులున్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మేదరమెట్లలో జరిగే సిద్ధం మహాసభకు ఆదివారం ఉదయగిరి నియోజకవర్గం నుండి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గంలోని వైసిపి నాయకులంతా తిమ్మారెడ్డిపల్లికి చేరుకొని అక్కడ నుంచి సభకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో తరలి వెళ్లారు.


ఎన్నికల నిర్వహణకు రంగంసిద్ధం

- కమిషనర్ వికాస్ మర్మత్

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అతి త్వరలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టడంలో జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో నగర, రూరల్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాట్లు ఎంతమేరకు పూర్తి చేశారో కమిషనర్ వికాస్ మర్మత్ మాటల్లో..

ఇంటర్వ్యూ



ప్రశ్న. నగర, రూరల్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు. సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేశారా..?

జవాబు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన రోజు నుంచి ఓటింగ్, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాలు వెల్లడి అయ్యేంత వరకు సిబ్బంది వ్యవహరించాల్సిన పలు అంశాలపై శిక్షణ పూర్తి చేశాం. ముఖ్యంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం, స్టాటికల్ సర్వైలెన్స్ టీం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోస్టల్ బ్యాలెట్ ఎలక్ట్రనికల్లీ ట్రాన్సిమిట్టెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్, ఫేసిలేటేషన్ సెంటర్స్, హోం ఓటింగ్, మెటీరియల్ మేనేజ్మెంట్, పోలింగ్ మెటీరియల్ ప్రొక్యూర్మెంట్, సార్టింగ్, డిస్ట్రిబ్యూషన్ టు సెక్టార్ ఆఫీసర్స్ వంటి వివిధ అంశాలపై శిక్షణా కార్యక్రమం వివరించాం. అదే విధంగా ఆర్ఒ టేబుల్, ఐ.టి.అప్లికేషన్స్, ఈ సువిధ, ఎన్.జి.ఆర్.ఎస్, సి విజిల్ మొబైల్ యాప్, ఈ.ఎస్.ఎమ్.ఎస్ మొబైల్ యాప్, వెహికిల్ పెర్మిట్స్, ఈ.వి.ఎమ్ మేనేజ్మెంట్, ఈ.ఎమ్.ఎస్ మొబైల్ యాప్, స్ట్రాంగ్ రూమ్ అరేంజ్‌మెంట్స్ తదితర అంశాలపై ఎన్నికల సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాం. ఎన్నికల విధుల్లో భాగంగా తనిఖీల్లో మద్యం, ధనం, మారణాయుధాలు పట్టుబడిన సందర్భాల్లో తీసుకోవాల్సిన చర్యలు, ప్రొసీజర్‌ను అధికారులకు తెలియజేశాం. ఎన్నికల విధులను ప్రతిఒక్కరూ నిబద్ధతతో నిర్వర్తించాలని, బాధ్యత ఎరిగి ప్రవర్తించాలో సూచించాం. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సిబ్బందికి వర్తించే ప్రత్యేక అధికారాలను సద్వినియోగం చేసుకోవాలని, సామాన్య ప్రజానీకానికి ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించి, ఎన్నికల కోడ్ అమలులో వారికి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణ కార్యక్రమం పూర్తి చేస్తాం.

ప్రశ్న. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటు హక్కు వినియోగించుకొనేందుకు వచ్చే వృద్ధుల కోసం, దివ్యాంగుల కోసం ఎటువంటి ఏర్పాట్లు చేశారు.. ఎన్నికలు పూర్తియిన తరువాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం సజావుగా పూర్తి చేసేందుకు ఎటువంటి ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారా..?

జవాబు. కార్పొరేషన్ పరిధిలో రూరల్ నియోజకవర్గం పరిధిలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు కనుపర్తిపాడు ప్రాంతంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమును ఇప్పటికే పరిశీలించాం. ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియ పూర్తియిన వెంటనే ఈవిఎం మెషీన్లను భద్రపరిచే గది, కౌంటింగ్ ప్రక్రియ పూర్తియిన అనంతరం ఫలితాలు వెల్లడించేందుకు అవసరమైన వసతుల కల్పన పూర్తి చేశాం. ఎన్నికల కేంద్రాలను అధికారులు సందర్శించేందుకు వీలుగా నిర్దిష్టమైన రూట్ మ్యాపును సెక్టార్ ఆఫీసర్, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని సూచించాం. ఓటర్లందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు సిద్ధం చేశాం. ఇక ఓటు హక్కు వినియోగించుకొనేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చే దివ్యాంగులు, వయో వృద్ధుల కోసం అన్ని కేంద్రాల్లో ర్యాంప్, వీల్ చైర్స్, ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న. ఓటర్ల జాబితాలో తప్పులు సరిచేయలేదని, డబుల్ ఎంట్రీ, జీరో ఇంటి పేరుతో పలు పేర్లు జాబితాలో ఉన్నాయని, వాటిని సరిచేయాలని ఇప్పటికే పలు మార్లు విజ్ఞప్తి చేశారు. వాటిని సరిచేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2024వ సంవత్సరానికి సంబంధించిన నెల్లూరు సిటీ-117 నియోజకవర్గం ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాం. రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని అంశాలను ప్రతిపాదన చేశారు. ఆ ప్రతిపాదనలపై ఎన్నికల నిర్వహణ అధికారులు సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఈ.వి.ఎం.లు భద్ర పరిచే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, ఓటరు లెక్కింపు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా పర్యవేక్షిస్తున్నాము. ప్రతి పోలింగ్ స్టేషను పరిధిలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు సెక్టర్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు తీసుకొనేలా సూచించాం. అన్ని ఓటరు దరఖాస్తులను పారదర్శకంగా విచారించి సవరణలు చేస్తున్నాం.

16న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-కావలి

16వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు,పెండింగ్ కేసులు, ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇస్తామన్నారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో మార్చి 16న కావలిలో జరిగే మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో నిరుపేదలకు ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత న్యాయ సహాయం న్యాయ సలహాలు కూడా ఇస్తామన్నారు. ఈ మెగా జాతీయ లోక్ అదాలత్‌లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలన్నారు.

సంగంలో ర్యాలీ

ప్రజాశక్తి-సంగం

మండలంలోని దువ్వూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ చదలవాడ హరీష్ కుమార్ దంపతులు జనసేనలోకి చేరుతున్న సందర్భంగా దువ్వూరు నుండి సంగం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంగంలో జనసేన ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్‌తో కలిసి వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి కూటమిని గెలిపించుకోవాలని సూచించారు. కూటమి తోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. ఆత్మకూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జనసేన నాయకులు భాను కిరణ్, మండల సీనియర్ నాయకులు మావిళ్ల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా షేక్ ఫజులుల్లా విధులలో చేరిన రోజు నుండి ఆత్మకూరు పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. పారిశుధ్య సమస్యలు, తాగునీటి సమస్యలు పరిష్కరించే దిశగా పలు కార్యక్రమాలు చేపట్టి పట్టణంలోని పలు డ్రెయినేజీ కాలవల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఇక్క మున్ముందు పలు ప్రాంతాలలో కాలవలలో నిలబడి ఉన్న చెత్తను తొలగిస్తూ నీరు ముందుకు సాగుతూ నీరు పారే విధంగా చర్యలు చేపట్టారు. ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేట, ఎల్‌ఆర్ పల్లి దేవి ఎదురుగా ఉన్న మెయిన్ బజార్ ప్రియదర్శిని నగర్ వీవర్స్ కాలనీ తదితర ప్రాంతాలలో కాలువలలో పారుదల లేకుండా నీరు నిలబడిపోయిన ప్రాంతాలను పరిశీలించి జెసిబిల ద్వారా వాటి కాలంలోని పూడిక తీసే ప్రక్రియను శ్రీకారం చుట్టారు. పూడికతీత పనులను పరిశీలించిన అనంతరం కమిషనర్ షేక్.ఫజులుల్లా మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాలలో పంట కాలువలు, మురుగు నీటిపారుదల కాలువలలో ఆయా ప్రాంతాలలో ఉండేవారు ఇంట్లోని వస్తువులను ట్యూబ్‌లు, కొబ్బరి బోండాలు, గుడ్డలు ఇతర వస్తువులను వేయడం వల్ల నీరు పారుదల లేకుండా నిలబడిపోయిన దానివల్ల దోమలు విపరీతంగా పెరిగి పలు రోగాలకు కారణమవుతున్నాయని, అందువల్ల నీరు పారేందుకు వీలుగా కాలువలలో ఉన్న పూడికలను తొలగిస్తున్నామని తెలిపారు. అలాగే పలు ప్రాంతాలలో ఇళ్లల్లో సెప్టిక్ ట్యాంక్‌లు నిర్మించకుండా నేరుగా కాలవలలోకి పైపులను పెట్టి ఉన్నారని దీనివల్ల తీవ్ర ఇబ్బందిగా ఉంటుందని అటువంటి ఇళ్లను గుర్తించి వారికి నోటీసులు అందిస్తామని తెలిపారు. డ్రెయినేజీ వ్యవస్థ మెరుగ్గా ఉండేవిధంగా కాలువలలో వ్యర్థాలను వేయకుండా పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట ఆర్ఐ ఖాసీం, ఎఇ ప్రసాద్, కాంట్రాక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఇతర సిబ్బంది హాజరయ్యారు.



సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. కావలి అసెంబ్లీ టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు తిరువీధి ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ విద్యావంతు రాలు అయినప్పుడే కుటుంబం వృద్ధి చెందుతుందని, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపిన మహనీయురాలు, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని తెలిపారు. ఈరోజు మహిళలు అందరూ వివిధ పదవుల్లో ఉండటానికి కారణం సావిత్రిబాయి అని తెలిపారు. కార్యక్రమంలో బిసిసెల్ పట్టణ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ యాదవ్, కొల్లూరు అశ్విని, పసుపులేటి పద్మావతి, గుర్రం అనురాధ, కట్టమూరి శ్రీదేవి, రాధమ్మ, షేక్ అయేషా, షబానా, బత్తెమ్మ, హసీనా, అయేషా, జహారా, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని హ్యాండ్‌లూమ్ కళ్యాణ మండపంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవానికి యుటిఎఫ్ జిల్లా నాయకులు జి.కళ్యాణి అధ్యక్షత వహించగా, కావలి అసెంబ్లీ టిడిఇ - జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని తెలియజేశారు. వైసిపి అధికారంలోకి రావడం కోసం ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయినా ఇచ్చిన వాగ్దానం నెరవేర్చక పోగా ఉపాధ్యాయ ఉద్యమాన్ని అణిచివేయడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానన్న వాగ్దానం అమలు పరచకపోగా, దుర్మార్గమైన జిపిఎస్ విధానాన్ని అమలుపరచడం జరిగిందని, రాబోయే ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. అలాగే యుటిఎఫ్ 16 సంవత్సరాల పోరాట ఫలితంగా రద్దు కాబడిన అప్రెంటిస్ విధానాన్ని ఈ ప్రభుత్వం మళ్లీ అమల్లోకి తీసుకురావడం దుర్మార్గమని, అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కుసుమకుమారి మాట్లాడుతూ ఈ సంవత్సరం మహిళా దినోత్సవానికి సంబంధించి ఇన్‌స్పైర్ ఇంక్లూజివ్ అని థీమ్‌తో అంతర్జాతీయ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారని, అనగా ప్రపంచంలోని ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేయాలనేది సారాంశమన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం రిగిందన్నారు. మొట్టమొదటి చైతన్యవంతమైన స్త్రీ సావిత్రిబాయి పూలే అని ఆమె ఎంతమంది స్త్రీలకు చదువు నేర్పి సమాజంలో చైతన్యం చేసిందని తెలియజేశారు. అంతేగాక ఉపాధ్యాయులు గానీ మహిళలు గానీ కేవలం తమ పిల్లలకు పుస్తకాల్లో ఉండే పాఠ్యాంశాలు కాకుండా సమాజాన్ని అధ్యయనం చేసే దిశగా అడుగులు వేయించాలని తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లూరు బాలభవన్ డైరెక్టర్ సుభద్ర దేవి, మహిళా సంఘం నాయకురాలు చాకలికొండ శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతి శర్మ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రమాదేవి, జిల్లా కార్యదర్శులు బి.మాధవ రావు, కె.భారతి, జిల్లా నాయకులు సిఆర్ఎం లక్ష్మి, ప్రాంతీయ మండలాల మహిళ ఉపాధ్యక్షులు స్వర్ణలత, శ్రీదేవి, సుమతీ దేవి, రాజేశ్వరి, విజయ, ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు, మహిళా ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అవార్డులు అందజేస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులతో సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి

గురువుకు మించిన దైవం లేదని, ఆత్మీయతను ఎన్నడూ మరువను అని ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని ఎస్‌వి కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని 8మండలాల ప్రభుత్వ ప్రయివేటు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకర్ల సురేష్ మాట్లాడుతూ తల్లీ తండ్రి తర్వాత ఉపాధ్యాయులను దైవంగా చూస్తానని ఆయన తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి అనేక కష్టనష్టాలకు ఓర్చి ఇంతదూరం వచ్చిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మెట్ట ప్రాంతంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచెలుగా ఎదిగి అమెరికాకు వెళ్లిన తాను పుట్టిన గడ్డపై మమకారంతో ఈ ప్రాంత అభివృద్ధి సంపద సృష్టించేందుకు వచ్చానని మీరందరూ ఆదరిస్తే మార్పు తీసుకొస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్య వైద్యానికి పెద్దపీట వేస్తానని తెలిపారు. కనుక వచ్చే ఎన్నికల్లో మీరందరూ నాకు అండగా నిలవాలని కోరారు. అంతకుమునుపు ఎల్‌సి రమణారెడ్డి మాట్లాడుతూ కాకర్ల సురేష్ గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎనలేని సేవలు అందిస్తున్నారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ రోగుల ఆరోగ్యం కోసం ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్య రథం చిరువ్యాపారులకు తోపుడు బండ్లు యువతను ప్రోత్సహించేందుకు క్రీడాపోటీలు మహిళలు మహారాణులు చేసేందుకు టైలరింగ్ బ్యూటీషియన్ కోర్సులు మూగ జీవాల కోసం ఎడారి ప్రాంతంలో బోరింగులు అభాగ్యులకు ఆర్థికసాయం నూతన వధూవరులకు పెళ్లి కానుకలు అందజేస్తూ అందరి ఇంట ఆపద్బాంధవుడు అయ్యాడు, కాకర్ల సురేష్ అని పేర్కొన్నారు. ఆయన ఈ నియోజకవర్గంలో పుట్టడం ఇక్కడ అభివృద్ధి కోరుకోవడం అదృష్టంగా భావించి మనమందరం ఆయనకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎన్నికల హామీలో భాగంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని తెలిపి, ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి కల్లబొల్లి మాటలతో గొంతు నొక్కుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే అధోగతి పాలవుతామని ఈ ప్రభుత్వానికి సమర గీతం పాడి టిడిపిని అధికారంలోనికి తెచ్చుకొని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని కాకర్ల సురేష్‌ను ఎంఎల్ఏగా గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. చప్పట్లతో ఉపాధ్యాయులు అంద రూ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండలాల వారీగా కాకర్ల సురేష్‌ను ఉపాధ్యాయుల బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రయివేట్ పాఠశాలల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, సంక్షేమ వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కాకర్ల సురేష్

ఓటు బదిలీకి 'ఫారం- 8'

ప్రజాశక్తి-కోవూరు

ప్రజాస్వామ్య దేశంలో ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని ఇప్పటికే యువతలో ఓటుపై అవగాహన కల్పించేలా సదస్సులు కూడా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయనే మాట్లాడుతూ వేరే ప్రాంతంలో ఉన్న ఓటును ప్రస్తుత ప్రాంతానికి బదిలీ చేసేందుకు ఫారం-8ను ఉపయోగించుకోవాలన్నారు. అలా కాకుండా అనేకమంది ఫారం -6ను కొత్త వాటి కోసం ఉపయోగిస్తున్నారని, దానివల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-సీతారామపురం

టిడిపి అధినేత ఆదేశాల ప్రకారం ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేసి టిడిపి అభ్యర్థిని గెలిపించుకుంటామని మండల టిడిపి నేతలు తెలిపారు. ఆదివారం మండల టిడిపి నాయకుడు చింతల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టిడిపి అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమన్నారు. తెలుగుదేశం పార్టీ హై కమాండ్ ఆదేశానుసారం మండలములోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం పంచాయతీ సర్పంచి కె.భాగ్య కుమారి, మండల టిడిపి నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, కప్పు ప్రభాకర్ రాజు, వెంగళశెట్టి వెంకటయ్య, ముత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, కల్లూరి కరుణాకర్ రెడ్డి, నేలటూరి జాషువా, ఆల్లూరి వెంకటసుబ్బయ్య, జమ్మలమడుగు ఇజ్రాయిల్, జొన్నలగడ్డ లక్ష్మయ్య, పిన్నిబోయిన రమణయ్య, నల్లి రామయ్య, ముత్తూరు వెంకటసుబ్బయ్య తదితరులతోపాటు మండలములోని పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వ్యాయామంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-బిట్రగుంట

వ్యక్తి మనుగడకు వ్యాయామం చాలా అవసరమని, వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉంటామని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు మన్నం శ్రీనివాసులు అన్నారు. బోగోలు మండలం రైల్వే హాస్పిటల్ వెనక ఉన్న బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం ఆత్మీయ పౌష్టిక ఆహారాన్ని మన్నం శ్రీనివాసులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేగంగా కాలంతోపాటు పరిగెడుతున్న మానవ జీవనానికి వ్యాయామం చాలా అవసరమని, వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ సుమారు అరగంట పాటు వ్యాయామం చేయడం వల్ల అనారోగ్యానికి దూరంగా ఉంటామని తెలిపారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరోనా కాలంలో సేవా కార్యక్రమాలు చేశామన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ శశికుమార్, గౌరవ అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు, ఎకె సుందర్ రాజ్, అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, పి.జీవన్ కుమార్, సత్యనారాయణ, చప్పిడి రవి, ప్రభాకర్, సుధాకర్ బత్తుల రవిచంద్ర, బర్నాడ్, రైల్వే ఉద్యోగస్తులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, యువకులు, అసోసియేషన్ సభ్యులున్నారు.

కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-కోవూరు



హోరాహోరీగా కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్లోని వైకెఆర్‌అండ్కి డిగ్రీ కళాశాల నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి క్రీడా ప్రాంగణంలో 70వ అంతర్ జిల్లాల పురషుల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలు నువ్వా.. నేనా.. అనే రీతిలో కొనసాగుతున్నాయి. ఈ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి కబడ్డీ జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన పోటీల్లో నెల్లూరు, కృష్ణా, విజయనగరం, చిత్తూరు జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మొత్తం మూడు రోజుల పాటు నిర్వహించే ఈ అంతర్ జిల్లాల పోటీలను ఫ్లడ్‌లైటింగ్ వెలుతురులో ఏర్పాటు చేసేలా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రత్యేక దృష్టి సారించింది. అదేవిధంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు అసోసియేషన్ ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టింది. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పద్మజాబాల, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లవకుమార్, ఉపాధ్యక్షుడు పి.జాన్సన్, కార్యదర్శి విజయానంద్‌లో ప్రత్యేకంగా చొరవ తీసుకుని క్రీడాకారులకు అన్ని వసతులు అందేలా ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా రెఫరీ బోర్డు చైర్మన్ కృష్ణమూర్తి, 13 జిల్లాల నుంచి వచ్చిన రెఫరీలను ఈ పోటీలో పూర్తిస్థాయిలో పారదర్శకంగా న్యాయనిర్ణయం చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆదివారం జరిగిన సెమీ ఫైనల్స్ క్రీడా పోటీలకు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ మాజీ కార్యదర్శి సిఇఒ వీర్ల వెంకయ్య, మాజీ కార్యదర్శి కెపి రావు, మాజీ జాయింట్ సెక్రటరీ జి.రామచంద్ర, శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు, ఇండియన్ టీమ్ మేజర్ కోచ్ ఎం.ఉమాశంకరబాబు, తదితరులున్నారు.